REGD. NO. M- 3152

13 - 2 - 53 శుక్రవారం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 7

జిల్లాలో గవర్నరు పర్యటన

2—3—53

మధ్యాహ్నం నెల్లూరుకు రాకపోకవస్తుకు.

సాయంకాలం మునిసిపాలిటీ, జిల్లా బోర్డుల సన్మానపత్రాలు.

3—3—53

మాసైకా బగ్గిరా గనుల సందర్శనం.

గూడూరు మునిసిపల్ కౌన్సిల్ సన్మానం.

మధ్యాహ్నం నెల్లూరు.

సాయంకాలం టీ.

4—3—53

అనాధ శిశుశరణాలయం, హరిజన గరల్స్ హాస్టలు, కస్తూరిదేవి విద్యాలయం, హరిజన బాలుర హాస్టలు, దయానందిన హాస్టలు మున్నగు సంస్థల సందర్శనం.

మధ్యాహ్నం బుచ్చి, ఉలిగిరి పర్యటన మామటు.

సాయంకాలం రంగనాథ దేవాలయ దర్శనం.

5-3-53 తేదీ తిరిగి మదరాసుపోవుట.

ఇది తాత్కాలిక కార్యక్రమంగా తెలుస్తున్నది.

భాషారాష్ట్రవాదులకు కార్యవర్గంనుండి స్వస్తి?

లోక్, ప్రజాసోషలిస్టులకొరకు రెండు స్థానాల ప్రత్యేకింపు?

అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గంపేర్లు ప్రకటించబడ్డాయి. 21 స్థానాల్లో 19 మాత్రం ప్రకటింపబడి 2 ఖాళీగా నిలిపి వుంచబడ్డాయి. ఇందులో పాతకార్యవర్గంలోవుండి, యిప్పుడుత్రోసివేయబడ్డ వారిలో గాడ్గిల్, నిజలింగప్ప వంటి వారుండడానికి రాజకీయ పరిశీలకులు ప్రత్యేక కారణముంటుందని వూహిస్తున్నారు.

నిల్పివుంచబడ్డ రెండుస్థానాలు కాంగ్రెస్‌లో కలిసిన పక్షంలో లోకపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులకు ప్రత్యేకించ బడ్డాయని వూహిస్తున్నారు.

కొత్త కార్యవర్గంలోని 19 మందిలో తొమ్మిదిమంది మంత్రులు, ఆరుమంది రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు.

మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారలు తీసుకోబడ్డారు. కామరాజనాడార్ తొలగించబడ్డాడు.

కొత్త కార్యవర్గం:- జవహర్‌లాల్ నెహ్రూ, ఆజాద్, రాజగోపాలాచారి, గోవిందవల్లభ పంత్, బి. సి. రాయ్, జగ్జీవన్ రాం, కిద్వాయ్, సాథకృష్ణచౌదరి, కందుభాయ్ దేశాయ్, మాణిక్యలాల్ వర్మ, సంజీవరెడ్డి, పట్టిమాసుఅమ్మ, కె. పి. మాధవన్ నాయర్ గురుముఖ్ సింగ్, దేవకినందన నారాయణ్, శ్రీమన్నారాయణ అగర్వాల్, వాళముల్లయ్య, బల్వంతరాయ్ మెహతా,

చివరి ముగ్గురు కార్యదర్శులుగా వ్యవహరిస్తారు.

ఇందులో కిద్వాయ్ పీ. ఎ. పి. సి. కి ఓడిపోయిన మనిషి. ఈయన ఆరుమాసాలలోగా ఎన్నికకావలసివుంటుంది.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులందరిని తీసుకోవాలనే సాంప్రదాయం ఈదఫా పాటింపబడలేదు. వాడాకు, నిజలింగప్పగారలు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైనా కార్యవర్గంలోకి తీసుకోబడకుండడం గమనించదగివుంది.

ఆంధ్ర రాజకీయాలు

★ ★ ★ మా రాజకీయ పరిశీలకుడు ★ ★ ★

కృషికార్ లోక్ పార్టి—ఇది కాంగ్రెసుకంటే ముందు పరుగెత్తడం, కాంగ్రెసుతో చేరి కమ్యూనిస్టులనెదుర్కోడం దీని తత్వం.

మొన్న ఇనాముల సవరణ బిల్లు, భూమి శిస్తుల సర్చార్జి బిల్లు ఇవి రెండు శాసనసభకు వచ్చినపుడు లోక్ పార్టి తీవ్రంగా ప్రతిఘటించింది. ఆకారణంతోనే ఆ బిల్లులు వెంటనే శాసనంగాకుండా ఆగడానికి అవకాశం ఏర్పడ్డది. లేకుంటే ఈపాటికే ఇ కాంగ్రెసు లో గంగలోకలిసేవాళ్ళు, లెక్కన రైతాంగంలోంతా

గూడా దుస్థితిలో పడేది. అందువల్ల కాంగ్రెసుపక్షంలో వున్న వాళ్ళలో కొందరు ఈ ఘట్టంతర్వాతప్పటికి కృషికార్ లోక్ పార్టీని సపోర్టు చేయడం ఏర్పడ్డది.

ఇదేసందని కమ్యూనిస్టులు కృషీకార్ పార్టీతో

● కొరకు 12 వ పేజీలో

ఆంధ్రదేవీ నమోస్తుతే!

—

మొన్న

ఎడమొగం పెడమొగం చైన
రంగా, పంతులు, రెడ్డిగా
త్రిమూర్త్యాత్మకం ధ్యాయే
ఆంధ్రదేవీ! నమోస్తుతే.

* * *

, ఈనాడు

సుముఖం సముఖం చైవ
రంగా, పంతులు, రెడ్డిః
త్రిమూర్త్యాత్మకం ధ్యాయే
ఆంధ్రదేవీ! నమోస్తుతే.

స్వర్గీయ దువ్వూరునారాయణ రెడ్డిగారి విల్‌నామా

ప్రసూతి చికిత్సశాలకు, కోటహాస్పిటలుకు, గూడూరు హైస్కూలుకు షుమారు 4 లక్షల ఆస్థి

4-3-1948 తేది స్వదస్తూరితో వ్రాయబడి వట్లా టౌను జె. గజపతినాయుడు, మా. సుందర రామిరెడ్డి తనమాల నారసింహారెడ్డిగార్ల పేర్లు సాక్షి సంతకాలుగా ఒక విల్ నామా, దువ్వూరు నారాయణరెడ్డిగారి రెండవభార్య శ్రీ శేషమ్మగారు కోర్టులో దాఖలుచేసి, ఇన్ వెంటరీ సందర్భంలో, కోర్టు కమీషనర్లు చుండి విశ్వనాథం, యం. వీరయ్యచౌదరి గారలు, ఇరుపక్షాల వకీళ్లసమక్షంలో, 11 తేదీ గూడూరులో, దువ్వూరు రమణమ్మయింట్లో, ఇనుపపెట్టెలోని రికార్డు పరిశీలిస్తుండగా దొరికినది. ఆ విల్ నామా యధాతథంగా ఇస్తున్నాము

"1948సంవత్సరం మార్చినెల 4తేది గూడూరు తాలూకా కోట గ్రామవాస్తవ్యుడు దువ్వూరు శేషురెడ్డి కుమారుడు నారాయణరెడ్డి అను నేను మనస్ఫూర్తిగా మంచి తెలివితేటలతో వ్రాసిన వీలునామా:-

"నాకు షుమారు 48 సం॥ముల వయస్సు కలదు. నాకు పుత్రసంతతిలేదు. రమణమ్మ అను భార్యయున్నూ, శేషంతలక్ష్మి, శ్రీశేషమ్మ, సుదర్శనమ్మ, సులోచనమ్మ, జయలక్ష్మి అను కుమార్తెలు కలరు. వీరిలో శేషంతలక్ష్మి - శిరిక

● కొరకు 8 వ పేజీలో

ఆలసింపకుడు — వేగిరపడుడు

నూతన వధూవరులకు నూతన వస్త్రాలంకరణము ప్రప్రథానము

వివాహముహూర్తములకుగాను మంచి మంచి రకములు లెక్కకుమించి వచ్చివున్నవి — ఒక్కసారి దయచేయండి.

మా వద్ద

మీకు కావలసిన బెంగుళూరు - అరణి - కంచివరము - పట్టు చీరెల రకాలు, కోయంబత్తూరు - మధుర - వరయూరువగైరా నూలు చీరెలు; క్రేపు - జార్జెటు - లినెన - పిల్కు చీరెలు; జాకెట్టు రకములు కొత్తగా వచ్చిన సరుకులు పెండ్లిండ్లకుగాను ప్రత్యేకముగా తగ్గింపుధరలకుతెప్పించి విక్రయించుచున్నాము.

యింకా

మిల్లు చీరెలు - ధోవతులు - వాయిల్సు - గ్లాస్కో మిల్లులు- షర్టింగులు - కోటింగులు సరసమైన ధరలకు మావద్ద లభించునని తెలుపుటకు సంతసించు చున్నాము.

* నాణ్యమునకు - నమ్మకమునకు గ్యారంటీ *

రాయవరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

కాలక్షేపానికి తగిన చిత్రం "బ్రతుకు తెరువు"

భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి చిత్రం బ్రతుకు తెరువు ఈ నెల ఆరవ తేదీన విడుదలయింది విడుదలయింది పడీపద్నాలుగేళ్ళుందా. ఈ చిత్రాన్ని భరణీ రామకృష్ణ డైరెక్టు చేశారు.

మోహనరావు అనే ఓ పట్టభద్రుడు. తన చదువుకోసం తన తల్లి చేసిన అప్పులు చెల్లించడానికి, ఉన్నభూమి పూర్తిగా తెగనమ్ము, బ్రతుకు తెరువుకోసం పట్నం చేరుకొంటాడు. ఈ బి. ఏ కి ఉద్యోగం యివ్వేవాళ్ళుడు ఎక్కడా లేకపోయినందున జీవితంమీదే అతనికి రోతపుడుతుంది. ఓక స్నేహితుడి సలహానను సరించి, తనలోని విజ్ఞానాన్ని, నీతిని గొంతుపిసికేసి—సేవమార్చి—అబద్ధాలాడి, కేవలం బ్రతుకు తెరువుకోసం కాలక్షేపం చేస్తుంటాడు. తద్వారా వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని నిలబెట్టుకుంటూంటాడు. ఓ రోజున ఈ అబద్ధం బయటపడిపోయింది. అతని తల్లి అతనిలో మళ్ళీ నిజాయితీని, నీతిని పునరుజ్జీవింపజేస్తుంది. కథ సుఖాంతం అవుతుంది.

ఇదీ ఇతివృత్తం. ఇందులో — కాలక్షేపం ముఖ్యమైనదే కనిపిస్తుంది. అందువల్లే కథ గజగమనంతో సాగి, చురుకుపాలులేకుండా ఉంది. హృదయాన్ని కదిలించగలిగిన సన్నివేశాల్లో కూడా—హాస్య సంభాషణల్ని వినిపించి ప్రేక్షకుడి దృష్టిని లక్కుచమార్చడం బాగాలేదు. బాబూసాబ్ కేరక్టర్—పెళ్ళిచేసిచూడు లోని నియ్యన్న వైపులో పోయింది. సముద్రాల రచన పూర్వపు అంతస్థులోంచి దిగిపోయినా—గా స్తరంలో నడిచింది. ఈయన కలంలో ఎంత సహజ హాస్యం ఉందనుకున్నారు? జూనియర్ సముద్రాల పాటలు పోకడ నాకు నచ్చలేదు. శైలిలో పదగుంఫనలో, భావంలో జూనియర్ సముద్రాల—సీనియారిటీని ఎంతో అలవరచుకోవాలి.

బాబూసాబ్ గా నటించిన యస్. వి. రంగారావు ఈ చిత్రంలో హైలైట్. పెళ్ళిచేసి చూడు వైపు తోకే అయినా ప్రజ్ఞాపూర్వకంగా నిర్వహించాడు. హాస్ పెక్ట్ హాస్పెండ్ లో శాస్త్రి రామయ్యగా తెలంగి నటనలో, సహజహాస్యం చక్కగా రూపొందింది. ఈ 'పెట్టమూని' తనం ఇంత చక్కగా తెలుగి నటించడం విద్యూరంగా నేతుంటుంది. మోహన్‌రావుగా నాగేశ్వరరావు మామూలు ఒరవడికి భిన్నం కాకపోయినా పాత్రి ఇదివరకటికంటే బాగా మెరుగనిపించింది. జూనియర్ శ్రీరంజని నటన సాధారణంగా వుంది. హేమలత తల్లిగా బాగుంది. ఇకనుంచి యూమె గ్లామర్ పాత్రలకోసం కాక్తులాడక ఇలాటి వయస్సుమళ్ళిన పాత్రల్నే వేస్తే బాగా రాణించడానికి అవకాశాలున్నాయి. బాబూసాల్ మేనల్లుడిగా నటించిన వెంకట్ చాలా కాలిక్షగా ఏక్టుచేశాడు. మాధ్యకాంతం తమాషాగా నటించింది.

కమలా స్టూడియోస్ కెమెరావర్కు చాలా నీట్ గా ఉంది. రామకృష్ణ దర్శకత్వం—ప్రేమకంటే ఓ మెట్టు పైకి వెళ్ళిందని చెప్పకోవచ్చు. రామకృష్ణ డైరెక్షన్, ఎడిటింగూ—ఈ ఇతివృత్తంలో క్లయిమేక్సుని పోషించలేకపోయాయి.

కాలక్షేపానికీ, వినోదానికీ యీ చిత్రాన్ని ఒక్కసారిచూడవచ్చు. భాస్కరరావు 'బ్రతుకు తెరువు' లో బ్రతుకుతెరువుకోసం కాకపోయినా, సరదాకైనా కాస్త ఓచిన్న జేమంకట్టేదు. ఆయన బ్రతుకుతెరువు మొత్తానికి ఫరవాలేదనిపించింది.

—మల్లార్

కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల పెంపకమును గట్టిపరచును — శిరోజములను అందముగ — కాంతివంతముగ నుంచును. మనసునకు సౌఖ్యమునొసంగి తృప్తిపరచును.



ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము
ఈవాసన ద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసుల ఆనందము నొందుడు.

శుభ్రమైన్న, అత్యుత్తమమైన నబ్బులు.

AGENTS:-Anglo-Indian Drug & Chemical Co, BOMBAY

భరణీ భానుమతి

మూడు భాషల్లో చిత్రనిర్మాణాన్ని కొనసాగిస్తూ, కథ, స్క్రిప్టు చూసుకొంటూ, నాయికపాత్రనినటిస్తూ పాటలుపాడుతూ; చిత్రాన్ని డైరెక్టుచేస్తూ; లొకేషన్ను పరిశీలిస్తూ; వ్యవహారాన్ని సక్రమంగా సాగిస్తూన్న మహిళ ప్రపంచంలో ఒక్కతే వుంది. ఆమె మన భారతదేశంలో నేవుంది ఆమె ఎవరోకాదు మన భరణి భానుమతి!

తాజాకలం

● కేంద్ర ప్రచారశాఖా మంత్రి శ్రీ కేస్కర్ మెడ్రాసుకి వచ్చిన సందర్భంలో—దక్షిణ భారత ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన సభలో, అధ్యక్షుడు రామయ్య ఒక పెద్ద నివేదికను సమర్పించాడు.

● మంత్రి కేస్కర్ ఉద్దేశంలో దలవ చిత్రం కేవలం కళమాత్రమే కాదు. అది ఒక సాంఘిక పరిశ్రమ. అంతేకాదు ప్రజలదైనిక్క జీవిత పర్యంమీద ప్రభావం కలిగించగల ఉత్కృష్టమైన శక్తికూడా.

● ప్రకాష్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి "కన్నతండ్రి" చిత్రం యూనిట్, ఔట్ డోర్ షూటింగ్‌కి మొన్న నీమధ్యే వెల్లూర్ పోయివచ్చింది.

● జూపిటర్ అండ్ వంద్ ప్రొడక్షన్స్‌వారి "మేనరికం" సాంఘిక చిత్రంలో ఉత్తర హరుప్రమాద సన్నివేశాన్ని హైలాబ్రాడ్ ప్రాంతం ఔట్‌డోర్‌లో తీశారు. బి. యస్. రెడ్డి రాకతో "మేనరికం" చకచకా సాగిపోతోంది.

● ఆనందా ప్రొడక్షన్స్‌వారి 'మేలుకొలుపు' సాంఘిక చిత్రాన్ని ప్రకాష్ ప్రొడక్షన్స్ ప్రకాశరావే డైరెక్టుచేస్తున్నారు. ఇందులో జి. వరలక్ష్మి నాయిక.

ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17. అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం జ. రై.

యం. వెంకటరెడ్డి — గూడూరు

ప్ర: అంజలీపిక్చర్స్‌వారి 'పరదేశి' చిత్రంలో చూపించబడిన 'సీతగిరి' లాంటి కొండ ప్రదేశం మనదేశంలో ఎక్కడవుంది? లేని పట్నాల పేర్లను తీసుకునేకంటె, ఏ ఊటీనో, నీలగిరినో, కాశ్మీరునో తీసుకొని వుంటే సహజత్వానికి లోటులేకుండా వుండునుగా?

జ: ఉన్నవూళ్ళ పేర్లు పెడితే, అవూరి సహజ వాతావరణాన్ని చూపించితీరాలి. లేకపోతే పలుగురూ అసహ్యించుకొంటారు. స్టుడియోలో సెట్స్‌వేసి తీయ్యడం, అభ్యాసం అయిపోయిన మనుషులవడం వల్ల, లేనిపేరు ఏదో పెట్టేసి ఏదో సెట్స్ వేసేసి అయిపోయిందని పించేస్తారు. కృత్రిమవాతావరణం ఎక్కువైపోయింది మన చిత్రపరిశ్రమలో.

◆ ◆ ◆

ప్ర: 'నాయిల్లు' చిత్రంలో నాగయ్య నటన బావుందా? లేక 'ఏకైకదుంపాదు'లో బావుందా?

జ: నాయిల్లులోనే బావుంది. కరుణ ప్రధానమైన యీ పాత్రని పోషించడంలో నాగయ్య గొప్పపోకడలు పోయాడు. ఏకైకదుంపాదులో, నాగయ్య నాగయ్యగానే కనిపించాడు. 'నాయిల్లు'లో నాగయ్య నాగయ్యగా కాక విశ్వరూపాన్ని చూపించాడు.

◆ ◆ ◆

కె. వి. రమణానాయుడు — నెల్లూరు

ప్ర: శంకరరెడ్డి నిర్మిస్తూన్న 'పెళ్ళిదాపులు' లాంటి చిత్రానికి దర్శకుడు ఆగన్నాథ్‌ని తీసికోవడని రాగా, ముఖర్జీని పెట్టుకున్నాడండీ?

జ: తెలుగుయం ఇంకా ఇదమిద్ధమని తేలలేదు. శంకరరెడ్డే చిత్రాన్ని డైరెక్టు చెయ్యవచ్చన్న అనుమానం చాలామందికి వుంది.

◆ ◆ ◆

ప్ర: ఇదివరకూ తారల క్రికెట్ మేచ్ జే కండక్టు చేశారు. ఇప్పుడూ క్రికెట్ జే కండక్టు చేశారు. టెన్నిస్‌ఆట ఆడిస్తే బావుండేదనుకుంటాను కదూ?

జ: అనుభవంలేని మనిషి సిగరెట్టుకాల్చి, మాటిమాటికి తెగగాల్చుకున్నాడట. క్రికెట్, టెన్నిస్, బిలియర్డ్స్, లాంటి ఆటల కితుల్ని ఎరగనితారలు దిగుమతవమ్మా అని తయారయిపోడం ఘోరమేసుమా! ఈ మాట జి. వరలక్ష్మి దగ్గర అనేసుకుమండీ. ఆమె అసలే ఇలాటివంటే మండిపడే మనిషి.

◆ ◆ ◆

కె. శేషగిరి — నెల్లూరు

ప్ర: చిత్రపరిశ్రమమీద డబ్బు పెట్టి వ్యాపారం చేస్తే, ఏ పరిస్థితుల్లోనన్నా లాభం రాకపోతే, అసలుకి మోసంలేదుకదా?

జ: ఏదో డబ్బుపెట్టి, ఇంతలాభం వస్తుంది, అంతవస్తుందని ఆశపడి, ఏమీ రాక గుల్ల అయిపోయి దీలాపడినఅసాములు ఎందరో ఉన్నారు. చిత్రపరిశ్రమమీద డబ్బుపెడితే—అది హారతి కర్పూరంలా హరించేనాపోవచ్చు. లేకపోతే బ్యాంకు బేలన్స్‌ని కూడా పాదరసంలా ఎగబాకించెయ్యనూ వచ్చు.

◆ ◆ ◆

ప్ర: 'నాయిల్లు' చిత్రంలో నటించిన కొత్త నటి మిస్ విద్యకు ఏమైనా అవకాశాలు దొరికాయాండీ?

జ: భరణీ భానుమతి మూడు భాషల్లో నిర్మిస్తూన్న 'చండీరాణి' లో మిస్ విద్య ఉండవచ్చని రూఢిగా తెలుస్తోంది.

సోమశిలవద్ద రిజర్వాయరు కట్టకుంటే పెన్న డెల్టా భూములు దుస్థితి పొందగలవు

★★★ శ్రీ మేనకూరు బలరామిరెడ్డి ★★★

నెల్లూరు, సంగములవద్ద ఆనకట్టలుకట్టి కనిగిరి రిజర్వాయరు, సర్వేపల్లి రిజర్వాయరు మున్నగునవి నిర్మించి ఎక్కువభూములు సాగులడికి అవకాశం కల్పించినారు. అప్పట్లో ఈనీటివనరే చాలనటువంటి గ్రామాలకున్న చెరువులను చాల భాగం ఎత్తివేసి అవికూడా సాగులడికి అవకాశం కల్పించారు.

కాలక్రమేణ ఈరిజర్వాయర్లు పూడిపోయి చాలినన్నినీళ్లు నిల్వచేయుటకు వీలులేకుండా ఏర్పడినవి. రానురాను వర్షాలు తగ్గిపోయినవి. నదిలో ప్రవహించునీళ్ళుకూడ తగ్గిపోయినవి. పైన వర్షాలు సక్రమంగాలేనందున పైభాగాన్నుంచి వచ్చేనీళ్లుకూడా తగ్గినవి. దీనికితోడు గవర్నమెంటు పర్మిషనుకూడా లేకుండానె ఎగువభాగంలో అడ్డగించి ఎక్కడెక్కడ నీటిని అరికట్టడంకూడా హెచ్చిపోయింది. ఈకారణాలతో పైనుంచి వచ్చేనీరు చాలక ఎక్కువ వెల్లువలు వచ్చినపుడు నీటిని నిల్వచేసుకొనే అవకాశంలేనందున డెల్టాభూములకు నీరు చాలక రానురాను పంటలు క్షీణించిపోతున్నవి. ఈ భూములు గుంటూరుజిల్లాలోవలె వాణిజ్యపంటలైన పొగాకు, పత్తి, మున్నగు వెలగల మెట్టపైర్లకు అనువైన భూములు కానందువలన కేవలం మాగాణిపంటమీదనే ఆధారపడవలసినట్లు ఏర్పడ్డది. మెట్టపైర్లకంటే మాగాణి పైర్లకు ఎక్కువ కసువులు, ఎరువులు కావలసినట్లు వున్నందున మెట్టపంటలకంటే ఈ వ్యవసాయానికి ఖర్చులుకూడా ఎక్కువ అగుచున్నది.

పెన్నానది జీవనదికాకపోవడం సకాల వర్షాలు లేనందున వ్యవసాయానుకూలమైన ప్రవాహములు రాకపోవడం, వున్న రిజర్వాయర్లు పూడిపోయి ఎక్కువ నీరును నిల్వచేసుకొనుటకు అవకాశంలేకపోవడం, వచ్చిన నీటిని గ్రామాలలోవుండిన చెరువులలోనైనా నిల్వ వుంచుకొనుటకు అవకాశం లేకుండా చిన్న చెరువులన్నిటినీ రద్దుచేయడం ఈ కారణములతో డెల్టా వ్యవసాయము కుంటుపడిపోతున్నది. ఎక్కువప్రవాహములు వచ్చినపుడు నీరు అంతటినీ నిల్వచేసుకొను అవకాశము లేనందున ఎంత నీరు వృథాగా సముద్రముపాలై పోవుచున్నదో సంగము, నెల్లూరు ఆనకట్టలవద్ద గేజిలు పరిశీలించినయెడల తెలియగలవు. గతసంవత్సరం కోవూరు తాలూకాలో కొంత భాగం నీళ్ళు చాలక ఎండిపోవుట, ఈ సంవత్సరంకూడా కోవూరు, నెల్లూరు తాలూకాలలో చాలభాగం నెవరచిక్కి సాగులడైన పంటలు సరిగా పండకపోవడం గమనించదగియున్నది.

ఇదిగాక పెన్నానదికి పైన అప్పర్ పెన్నారు ప్రాజెక్టులవను కడపజిల్లాలో గండికోట ఆనకట్ట, కట్టవలెనని మద్రాసు ప్రభుత్వం సంకల్పించివుండడంవల్లను పెన్నానదికి వచ్చే ఆ కొద్దిపాటునీరుకూడా ఇంకముందునుండి రాకపోగలవు.

కావున వెంటనే సోమశిలవద్ద కృష్ణా పెన్నారు ప్రాజెక్టుస్కీములో, చెప్పినట్లు ఇక 140 అడుగులఎత్తు డ్యాం కాకపోయినా యిక ములకల్పించలేకుండా 100 అడుగుల డ్యాం నైనా నిర్మించి, సిద్దేశ్వరంవద్ద ఆనకట్టకట్టి ఆ నీటిని రాయలసీమతోపాటు సోమశిల రిజర్వాయరుకు కూడా సరఫరాచేసినయెడల నెల్లూరు డెల్టా భూములేగాక కావలి, రాపూరు, వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు తాలూకాలభూములు కూడా సమృద్ధిగా పండగలవు. దీనివిషయమై అందరు కలిసి తగిన ఆందోళనచేసి ఈ పంచవర్ష ప్రణాళికలోనే జరిగేట్టు చేయుదురుగాకయని కోరుచున్నాము.

పంచాయితీ ఎన్నికలు

కుల్లూరు ప్రెసిడెంటు

చాలాకాలముగా లక్కాకుల పోతయ్యగారి చెంచయ్య ప్రెసిడెంటుగా ప్రజారంజకత్వం చూరగొనియున్నారు. వచ్చే నెలలో జరుగు పంచాయితిలో విరమించుకొంటానంటున్నారట. ప్రజలందరు ఏకగ్రీవంగా వారినంటే మీరుమానుకోకుండా నిలబడవలసిందని ప్రజలతరపున కోరుచున్నాము.

—అంచే వేంకటాయశెట్టి.

గునుపాడు పంచాయతీ

గూడూరుతాలూకా గునుపాడు పంచాయతీ ఎన్నికలు గతనెల 12 తేదీ జరిగినవి. ప్రెసిడెంటుగా మారంరెడ్డి కాలకృష్ణారెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొనిరి. సభ్యులవారుకూడా పోటీలేకుండా వచ్చిరి.

—పరశురామిరెడ్డి

మైపాడు ప్రెసిడెంటు

మైపాడు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు ఎన్నిక 7 తేదీ జరిగింది. గంపల రామయ్య, దువ్వూరు బలరామిరెడ్డిగారల పోటీలో బలరామిరెడ్డి గెల్చినారు. ఎన్నికానంతరం పార్టీలు లేకుండా సహకరించుకోవలసి వున్నది.

—సుబ్బన్న

అల్లీపురం పంచాయతీ

6 తేదీ అల్లీపురం పంచాయతీ ప్రెసిడెంటు ఎన్నిక జరిగింది. సేతు రామిరెడ్డిపార్టీ గెల్చింది. కాని ఆపొజిషన్‌పార్టీ ఎలక్షన్ సక్రమంగా జరగలేదని అప్పీలుచేస్తున్నది. —ఓ. వి.

పేదూరు ప్రెసిడెంటు

పేదూరు పంచాయతీబోర్డు ఎన్నికలు 5 తేదీ జరిగినవి. అధ్యక్షులుగా నాగారెడ్డి శేషారెడ్డిగారిని ఏకగ్రీవంగా యెన్నుకొనిరి. —ఓ. వి.

ఇలపావులూరు పంచాయతీ

22-1-53 ఇలపావులూరు శివారు గాడిపర్తివారిపాలెం ఎన్నికలు జరిగినవి. కృషికార్ లోక్‌పార్టీ సభ్యులైన గంగిరెడ్డి రంగయ్య చౌదరిగారు 120 ఓట్ల మెజారిటీతో అధ్యక్షులుగా ఎన్నికైనారు. 6 గురు సభ్యులుకూడా లోక్‌పార్టీవారే గెలవడం ముదావహము.

—షేక్ మదార్ సాహెబ్.

ఇనుమళ్ల పంచాయతీ ఎన్నిక

వినుకొండతాలూకా ఇనుమళ్ల పంచాయతీ బోర్డు ఎన్నిక 27-1-53 తేదీ జరిగింది. కమ్యూనిస్టుపార్టీ దుష్ప్రచారాలు అన్నివిధములుగా సాగినవి. శాసన సభ్యుడు వాలిళ్లనికరే కల్లక్రిందుగా ప్రయత్నించారు. గ్రామాధికారులుకూడా ఆప్రక్కనే వున్నారు. కాని వేపుని ఓటు లంటు లేనందున కృషికార్ లోక్‌పార్టీ సభ్యులే గెలిచారు. కమ్యూనిస్టుపార్టీ తల్లక్రిందులుగా ఓడిపోయింది. పంచాయతీ అధ్యక్షులుగా గోనుగుంట్ల సుబ్రహ్మణ్యంగారు ద్వితీయంగా ఎన్నుకోబడ్డారు.

—గుడిపల్లి వెంకటసుబ్బారావు.

● కొరవ 6 వ పేజీలో

అయిదేళ్లపాటు ఆంధ్ర రాజధాని మద్రాసులోనే

వాంఛూ నివేదిక 7-వ తేదీనాడు ఇండియా ప్రభుత్వానికి సమర్పించబడిందనీ ఆంధ్ర రాజధాని 5 యేళ్ళపాటు మద్రాసులో తాత్కాలికంగావుండడానికి హైకోర్టు ఉమ్మడిగానే వుండాలని జూలై ఒకటవ తేదీనాటికి అంటే ఫసలీ ప్రారంభంలో రాష్ట్రనిర్మాణం జరగాలని ఆ నివేదికలో సూచించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రరాజధాని ప్రదేశ నిర్ణయంకూడా ఆయన సూచించలేదు. ఆంధ్రరాజధాని మద్రాసులో అతిథి హోదాలో వుంటుందేకాని యజమాని హోదాలో వ్యవహరించబడదు.

ఈ నివేదికను ఇండియా ప్రభుత్వం అప్పుడే పరిశీలన ప్రారంభించింది. 15 లో జారైనా పడుతుందట. దానిమీద అన్ని విషయాలను సమాలోచించి ప్రభుత్వ నిర్ణయాన్ని ఒక బిల్లు రూపంలో తయారుచేసి మద్రాసుప్రభుత్వానికి పంపుతారని ఉభయ శాసన సభల ఆమోదాన్ని పొందినతర్వాత తిరిగా ఇండియా ప్రభుత్వానికి పంపితే పార్లమెంటు అది ఆమోదించవలసి వుంటుందని తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్రం: రాజన్‌బాబు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అచిరకాలంలో జరుగగలదని 11 తేదీ పార్లమెంటు సమావేశాలను ప్రారంభిస్తూ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రకటించారు.

భారతరక్షణమంత్రి గోపాలస్వామి అయ్యంగార్ అస్తమయం

భారత ప్రభుత్వ రక్షణశాఖామంత్రి ఎన్. గోపాలస్వామయ్యంగార్ 9-2-53 తేదీ రాత్రి 3 గంటలకు మద్రాసు జనరల్ హాస్పిటలులో పరమపదించారు. వీరు చనిపోయినప్పుడు రక్షణమంత్రిగానే వున్నందున 10 తేదీ వీరి భౌతికదేహమునకు సైనికమర్యాదలతోనే అంత్యక్రియలు ఘనవర్ణంగా జరుపబడినవి. వీరికి 71 సంవత్సరముల వయస్సు. రివిన్యూ బోర్డుసభ్యులు మొదలు అన్ని ప్రభుత్వ పదవులలోను, కాశ్మీర్ మంత్రిగను, భారత ప్రభుత్వ రవాణాశాఖ మంత్రిగను అతినిపుణతతో సమర్థతతో నిర్వహించి పేరుప్రఖ్యాతులు, గౌరవప్రతిష్ఠలు సంపాదించుకొన్న వ్యక్తి. భారతప్రభుత్వంలో అనుభవజ్ఞులైన సమర్థులైన, పరిపాలనాదక్షులైన ఒకనాయకుని కోల్పోవుట ప్రజల దురదృష్టము.

ఎవరెస్ట్ ఆస్ బెస్టాస్

సిమెంట్ బిగ్‌సిక్సు మరియు ట్రాఫర్డు డోరియారేకులు - సాదారేకులు, పైపులు మొదలగునవి కంపెనీలిస్టు ధరలకు విక్రయించబడును.

పరుచూరు సుబ్రమణ్యం,

స్టాకిస్టు — ఆస్ బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్,

టెలిఫోను నెం. 2. ట్రంకురోడ్డు — నెల్లూరు.

శ్రీ బాలాజీ పూర్ణయాత్ర స్పెషల్ సర్వీసు కంపెని

H. O. తిరుపతి — స్పెషల్‌క్యారేజి

25-3-1953 తేదీ తిరుపతినుండి యాత్ర బయలుదేరును తిరుపతి మొదలు, కాశీ కన్యాకుమారీ వరకు పూర్ణయాత్ర జరుపబడును.

పూర్ణయాత్రకు 3-వ క్లాసు టికెట్టు, రెండుపూటలభోజనం	రూ 450-0-0
ఉత్తరయాత్రకు 3-వ క్లాసు టికెట్టు, రెండుపూటలభోజనం	325-0-0
దక్షిణయాత్రకు 3-వ క్లాసు టికెట్టు, రెండుపూటలభోజనం	150-0-0

యాత్ర పోదలచినవారు 10-3-53 లోగా టిక్కెట్టు 1-కి పూర్ణయాత్రకు రు 50/- లు, ఉత్తరయాత్రకు రు 25/- లు అడ్వాన్సుపంపి సీట్లు రిజర్వు చేసుకొనవలయును.

—: పూర్తి వివరములకు :—

శ్రీ బాలాజీ పూర్ణయాత్ర స్పెషలు — కె. మునిరెడ్డి, 99 పార్లవీధి - తిరుపతి

బ్రాంచి:- జె. క్రిష్ణయ్య - శంకరఅగ్రహారం - నెల్లూరు

జమీన్‌రైతు

13—2—1953 :: శుక్రవారం
శ్రీ నందన, మాఘ బహుళ చతుర్దశి

పుత్తూరు ఎన్నిక

పుత్తూరు నియోజకవర్గం వుప ఎన్నిక ఎల్లుండి జరుగబోతున్నది.

కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థులిద్దరిమధ్యనే పోటీవున్నది.

ఇదివరలో ఈ స్థానం ప్రజాపార్టీది. కాళ్ళేటి నరసింహారాజా మరణంవల్ల ఏర్పడ్డ ఖాళీ యిప్పుడు ఈ ఎన్నిక జరుగుతున్నది.

ఇదివరలో ప్రజాపార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెల్చినా, ఈదఫా ఆపార్టీ తమఅభ్యర్థిని నిల్పడంలేదు. అట్లనే కృషికార్ లోక్ పార్టీగూడా తమఅభ్యర్థిని పోటీచెట్టలేదు. స్వతంత్రులుగా కనిపించేవారు గూడా వుపసంహరించుకున్నారు.

ఈవిధంగా వీరందరూ తమఅభ్యర్థులను ప్రతిపాదించక పోవడానికి కారణం లేకపోలేదు. గత ఎన్నికలలో ప్రజాస్వామ్య శక్తులన్నీ తలొక పార్టీగా చీలడం, కమ్యూనిస్టులు సుసంఘటితంగా నిలబడడంతో కలిగిన విపరీతానుభవాలు ఏపార్టీ మరచిపోలేదు. అందువల్లనే ఇదివరకు చేసిన ఘోరపొరపాటును ఈదఫా చేయదలచుకోలేదు. అందువల్లనే తమ పార్టీఅభ్యర్థులను నిల్పకుండా అందరూ కాంగ్రెస్ అభ్యర్థినే బలపరుస్తున్నారు.

ఆంధ్రరాష్ట్రం ఆవతరించనున్న ఈ తరుణంలో యీ వుప ఎన్నిక యెంతో ప్రధానమైంది. కమ్యూనిస్టుల నియంత్రుత్వం, అవకాశవాదం, ప్రతిఘటనా వ్యతిరేకధోరణి..... యివన్నీ యీ సంవత్సరంలోనే ఆంధ్రప్రజలు బాగ అవగాహన చేసుకున్నారు. అందువల్లనే గత ఎన్నికలలాగు కమ్యూనిస్టులకున్న అనుకూలవాతావరణం రాష్ట్రంలో లేదు. అందువల్ల అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకపట్టుదలగా పనిచేసి కమ్యూనిస్టులభ్యర్థిని ఓడించవలసి వుంది.

అవిధంగా సంఘటితంగా కృషి జరుగనిచో, ఈ ఎన్నిక ఫలిత ప్రభావం కేవలం కాబోయే ఎన్నికలపై ఎంతో వుంటుంది. అంటే కాంగ్రెస్‌తోపాటు, తక్కిన ప్రజాస్వామ్య పక్షాలన్నీగూడా ఆసన్నమైన ఎన్నికలకు గురికావలసి వుంటుందన్నమాట.

అందువల్ల పరిశీలకులు, లచ్చన్నగారు ఆ నియోజకవర్గానికిపోయి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయడం ఎంతైన అవసరం. ముఖ్యంగా కమ్యూనిస్టుల తిరోధ్వంసం వీరపుదాగినుల్లో

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

సెషన్సు జడ్జి సర్క్యూట్ కేసు: 3–6–52 వ రాత్రి చింతారెడ్డిపాలెం వద్ద దండి రమణమ్మను అడ్డగించి, దబ్బు అపహరించారనే డెకాయిటీ కేసులో రామస్వామిరెడ్డి అనే ఒక్క అతనికి మాత్రం రెండు సంవత్సరాల శిక్ష విధించబడింది. తక్కిన ముగ్గురూ విడుదల చేయబడ్డారు. ముద్దాయిల తరఫున అడ్వొకేటు వీరాస్వామినాయుడు పనిచేశారు.

• • •

లెక్కలు పట్టుకొనటం:- 10 తేది రాత్రి స్టోన్‌హౌస్‌పేట లచ్చు శ్రీరాములుశెట్టిగారి అంగడిని నెల్లూరు డి. సి. టి. ఓ., ఏ. సి. టి. ఓ. గారలు ముట్టడించి, లెక్కపుస్తకాలను స్వాధీన పరచుకొన్నట్టు తెలుస్తున్నది.

• • •

బస్సుక్రింద చావు:- 5 తేది వెడవలూరు సబ్ ఇన్స్‌పెక్టరు పామన్న వారియింటివద్దనేసి ఇరుకుసందులో చిన్నగా వెనుకకు వస్తుండిన టూటుబూరు బస్సుక్రింద దానికి క్లీనరైన స్వామి నాథన్ నాడర్ అనే అభాగ్యుడు పడి అప్పుడే చచ్చిపోయాడు. 7 తేది అతనికళేబరం పోస్టుమార్టెమ్ గావించబడింది.

• • •

నాగూరు నాగపట్నంలో కలరా:– నాగూరు నాగపట్నంలో యీ నెల 15–28 తేదులమధ్య జరిగే కందూరుకు వెళ్లేవార్కు – ఆప్రాంతంలో కలరా వున్నది గనుక నూదిమందు వేసుకొని పొమ్మని ఆరోగ్యశాఖవారు హెచ్చరిస్తున్నారు.

• • •

బెంచిమేజస్ట్రేట్లు:– నెల్లూరు ఆనరరీ బెంచి మేజస్ట్రేట్ల జీవితకాలపరిమితి 28–2–53 వరకు పొడిగించారు.

• • •

జిల్లా వ్యవసాయ సంఘం:–నెల్లూరుజిల్లా వ్యవసాయ సంఘాన్ని కలెక్టరాఫీసులో 27–1–53 తేదిన యేర్పాటుచేసిరి. అధ్యక్షులు జిల్లా కలెక్టరు – ఉపాధ్యక్షులు ఎ. సి. సుబ్బారెడ్డి, కార్యదర్శి జిల్లా వ్యవసాయశాఖాధికారి, సంయుక్త కార్యదర్శి మేనకూరు గోపాలకృష్ణారెడ్డి గారలు.

• • •

పెళ్లి:- నెల్లూరు వాస్తవ్యులున్నూ, బళ్లారి జిల్లాలో జ్యుడిషియల్ ఫస్ట్ మేజస్ట్రేటు గారున్నూ అయిన బెజర్ల సుబ్బారెడ్డి బి. ఎ. బి. ఎల్. గారికి 5–2–53 తేదిన వివాహము జరిగినది. వరుడు చాలామంచివాడని ప్రతీతి.

• • •

కారుక్రింద పిల్లవాడు:–5–2–53 తేది పెళ్లేటి వారి కారుక్రింద 10 ఏండ్లపిల్లవాడు పడినాడు. బలమైనగాయాలతో ఆస్పత్రికి చేర్చబడెను.

• • •

జిల్లా రూరల్ వెల్‌ఫేర్ మీటింగు:- రూరల్ వెల్‌ఫేర్ కమిటీ మాహానుమాసిక సమావేశము మనుబోలులో 23–2–53 తేది మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని తెలిసింది.

• • •

సింహపురి వ్యాయామమండలి:- ఈ మండలి పునరుద్ధరింపబడి, 15–2–53 నుండి తక్కర్ బాపా యాత్రాది హాస్టలు ఆవరణంలో శరీర వ్యాయామం గరుపబడునని, యువకులు యీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సుందర రాజారావుగారు కోరుచున్నారు.

• • •

జిల్లా గ్రంథాలయసంఘం:- కార్యవర్గము 8 తేది నెల్లూరులో సమావేశమై గ్రంథాలయాల సంక్షిప్త చరిత్రనుకూర్చిన పత్రికావ శీర్షికలో పూరించి పంపవలెనని, సభ్యత్వ, గ్రంథాలయ సర్వస్వ చందాలు కలిపి రు. 5 పంపవలసిందని కార్యవర్గ సభ్యులు రాష్ట్ర సంఘములో సభ్యులుగా చేరవలెనని తీర్మానించిరి.

• • •

గూడూరు సర్కిల్:- ఇప్పుడు లీవులోవున్న ఇబ్రహీంగారిమీద కరప్షన్ ట్రిబ్యునల్లో జరుగుచున్న కేసు (చిలకలూరిపేట వ్యవహారం కేంద్రి) యింకా పూర్తికాలేదు.

• • •

వి. ఆర్. కాలేజీ పాతవిద్యార్థి సంఘం:- తొమ్మిది సంవత్సరాలుగా నిద్రపోతున్నది. ఏ. సి. రెడ్డిగారు దోహదమిచ్చి పునరుజ్జీవింప చేయవలెనని కొందరు కోరుచున్నారు.

పాతవిద్యార్థులందరూ ఒకచోటచేరి మా కాలేజి అని దాని ఔన్నత్యానికి గర్వపడుతూ బాగోగులను విమర్శిస్తూ కమ్మటి విందులారగించి సంతోషంగా కాలంగడపడం కాలేజి నిర్వాహకులుగూడ వాంఛించదగినదేకదా!

• • •

సెటిలుమెంటు టాక్సు:- నెల్లూరు మునిసిపాలిటీ 17, 18 వార్డులలో సెటిలుమెంటు పన్నును రాజీగా పరిష్కరించుకొనుటకు బి. రామస్వామయ్యగారింట్లో సమావేశమై అంకణం 1 కి రు 7–8–0 లెక్కను రాజీగా ఒప్పుకొనిరి. అట్లాఒప్పుకొని కట్టనివారిపై హైకోర్టులో అపీలు జరుగును.

• • •

నవచైనాపై ఉపన్యాసం:- 29–1–53 తేది టవునుహాల్లో మదనపల్లె కమ్యూనిస్టు బి ఏ. యల్లెల్లి రాటకొండ నరసింహారెడ్డిగారు (వీరు కమ్మవారు మదనపల్లెప్రాంతం రెడ్లనిగూడ వ్యవహరిస్తారు) నవచైనాను గూర్చి వుపన్యసించిరి. కార్మికులు చెవులు నిక్కబొడుచుకొని వినిరి.

• • •

పెద్దవివాహము:- 31 తేది టవునుహాల్లో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి పుత్రుడు చిరంజీవి పీటలురెడ్డిగారికిని పార్లపల్లె అడపాల కృష్ణారెడ్డిగారి పుత్రికయున్నూ, పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారి సోదరి కుమార్తెయున్నూ అయిన చిరంజీవి సౌభాగ్యవతి ఈశ్వరమ్మ గారికిని పాణిగ్రహణ మహోత్సవము విజయవంతముగా జరిగినది. నవయుగం ప్రతికావర్గం వధూవరులను, ప్రొఫెసర్ అంజనేయశాస్త్రులతోను దీవించిరి.

• • •

రాజకీయ బాధితుల సమావేశము:- ఇదొక దిక్కులేనిపక్షుల సంఘంగా యేర్పడినది ప్రభుత్వంచిన్న మాపుచూస్తే అధికారులు గుడ్డిమాపు చూస్తారు. వచ్చీరానివి వృత్తుల్లవంటే ఒక నాడు గొంతు కోసికేస్తే బావురనియేడ్చి గుటుక్కున మింగుతారు. ఇప్పటికి యీరాజకీయ బాధితులనేవారు వస్తుందనే భ్రాంతితో యక రానికి వెయ్యిరూపాయలదాక – అవి లంచాల నంటి ఖర్చులనంటి ధారపోసికొని యేడుస్తున్నారు. ఈప్రభుత్వాన్ని బట్టుకొని యేడవ దమేగాక కొప్పైయో గొడ్డట్లో జోరబడ్డకే వేపుదా అని కూడ 6 వ తేది సమావేశంలో దుఃఖాశ్రువులు రాల్చారు.

బొమ్మారెడ్డి! వ్యజసందేశిగూడ అభిలాష

నెల్లూరుకు రివిన్యూ మంత్రి వస్తున్నారు

కొడవలూరుచెరువు తనిఖీకి

మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకర్ గారు రేపు (14 తేది) మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసునుండి నెల్లూరు వస్తున్నారు. కొడవలూరు చెరువును తనిఖీ చేయడమే వారి రాక ముఖ్యోద్దేశ్యం. రేపు మధ్యాహ్నం కొడవలూరుకుపోయి చెరువు చూచివచ్చి, ఎల్లుంతి ఇంటర్వ్యూలు స్వీకరించి, మధ్యాహ్నం మద్రాసుపోతారు. 14 సా॥ విప్పా రాజగోపాల్ రావుగారి టీ

పార్టీ కియ్యాలి అదేరో సుమరసంగా తలితిస్తావు కొంచం.

• • •

ప్యాసింజరుబండి పడి చనిపోవుట:–స్టూవర్టుపురంవాసిని తూరూరు రాణెమ్మ అను 20 సంవత్సరాల యువతి 9–2–53 తేదిమధ్యాహ్నం నెల్లూరుకువచ్చే పాంసింజరు బండిలో ప్రయాణము చేస్తూవుండి బండి పెన్నానది వంతెన మీదకు వచ్చేటప్పటికి స్టేషనువచ్చిందని తొంగిచూడబోయి ప్రమాదవశాత్తు బండిలోనుంచి రొయ్యల్లోపడి చనిపోయినది. ఈమె నెల్లూరు ఎ. బి.ఎం. గరల్సు ట్రెయినింగు స్కూల్లో 2 సంవత్సరములక్రితం ట్రెయినింగు చదువు చుండినదట. హాయ్యరుగ్రేడు పరీక్షలో ఒక పార్టు తప్పిపోయిందని అందుకోసం నెల్లూరు వస్తుండగా యీ దుర్మరణం సంభవించిందని తెలుస్తున్నది ఈమె బంధువులకు తంతియిచ్చి పిలిపించి–శవపంచాయతీ జరిపి–శవమును యిచ్చివేసినారు.

• • •

గవర్నరు కార్యక్రమం:- కరకర లాడే నెల్లూరుటవును, హైకాగనుల ప్రాంతం లోనే గాకుండా, క్షామానికి గురియౌతున్న మెట్టతాలూకాలలోగూడా గవర్నరు పర్యటించడం అవసరమని, ఆవిధంగా కార్యక్రమం నిర్ణయించి వుండవలసిందని మద్దూరు చెన్నారెడ్డిగారు ప్రకటిస్తున్నారు,

• • •

వ్యవసాయ సంత:- రంగనాయకుల తిరునాళ్ల సందర్భంలో 28–2–53 మొదలు 2.3.53 వరకు, నెల్లూరు తాలూకాఫీసు ఆవరణంలో జిల్లా వ్యవసాయ; పారిశ్రామిక, పశు ప్రదర్శనము జరుగును.

• • •

బజారు ధరలు

కొత్త మొలగొలుకులు పుట్టి 1.కి	తెలకరి	300–0–0
కొత్త జి. బి. 24	,,	310–0–0
ఎర్రకేసర్లు	,,	280–0–0
తెల్లకేసర్లు	,,	275–0–0
రాగులు	,,	400–0–0
కొత్త జొన్నలు	,,	500–0–0
కొత్త ఉలవలు	తూము 1.కి	18–0–0
కొత్త పల్ల పెసలు	,,	28–0–0
,, చింతపండు	రు.	6–12–0
మంచి బెల్లం	,,	5– 4–0
నూనె	,,	16– 2–0
తేళ మిర్చి	,,	16– 0–0
పాత బియ్యం	72 సేర్ల కట్ట	54– 0–0
కొత్త బియ్యం	,,	39– 0–0
జి. బి. 24	,,	40– 0–0

బంగారు – వెండి

బంగారు సవర 1.కి రూ.	61– 4–0
సవర బంగారు	56– 0–0
వెండి తులం 1.కి	1–10–0

త్వరలో వస్తోంది!

చిత్రప్రభ

(సచిత్ర సినిమా మాసపత్రిక)

ఎడిటర్ : సుందర కుమార్.

ప్రతినెల నాలుగు అణాలు ¼ క్రౌను సైజు పాటయిన విమర్శలు, ప్రత్యేక వ్యాసాలు, చిత్రాలు ఇంకా ఎన్నో శీర్షికలు.

వివరములకు: మేనేజర్ చిత్రప్రభ, మెడ్రాస్ 17.

యిల్లు విక్రయం

నెల్లూరు పొగతోట (16–వ వార్డు) లో డోరు నెం 465 గల నా తాలూకు మిద్దె యిల్లు విక్రయించబడును. కావలసినవారు విస్తీర్ణం, క్రియం వగైరా వివరములు నూలపేటలో అడ్వొకేట్ శ్రీ మధ్యపతి హనుమంతరావుగారి వల్ల తెలుసుకొనవచ్చును.

—వరగంటి నరసింగరావు–ప్లీడరు–కనిగిరి.

కస్తూరిదేవి విద్యాలయ సహాయార్థం

సినిమా నటీనటుల

అపూర్వ 'చౌచౌ' ప్రదర్శనం

1–3–53 రంగనాయకుల తిరునాళ్లకి ప్రత్యేక వేడుక

ఆంధ్రా చార్లీచాప్లిన్ శివరావు, టాంటాం శివరాం, మాదవపెద్ది సత్యం, పి. నాగేశ్వరరావు, అద్దాల & సీత, జయలక్ష్మి, ప్రభృతులచే, వినోదకర 'చౌచౌ' ప్రదర్శనము, యివ్వబడును. వివరములు త్వరలో



చిందుకూరు మేజస్ట్రేటుకోర్టు

తిరిగా సబ్ మేజస్ట్రేటుకోర్టును స్థాపించే విషయమై జిల్లా మేజస్ట్రేటు డిసెంబరు 19 తేదీ వచ్చి గ్రామ పరిశీలనకూడ చేసిపోయినారు. మా కోర్కె నెరవేర్చబడుననుకున్నాము. ఇప్పుడు వినటలో ఆ గర్భం విచ్ఛిత్తి అయి నట్టు నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది. శాసనసభ్యులైనా దీనికి శ్రద్ధవహిస్తారని కోరుచున్నాము.

—పౌరుడు.

బాపవ మత్స్య పారిశ్రామిక సమావేశం

శ్రీకాకుళంజిల్లా బాపవ మత్స్య పారిశ్రామిక సమావేశం 1–2–53 తేదీ కొత్తూరు గ్రామంలో తిత్తి కృష్ణమూర్తిగారి ఆధ్వర్యమున సమావేశమైనది. సభలో మత్స్య పారిశ్రామికులకష్టాలను ప్రభుత్వం యేవిధంగా నూ తీర్చనందుకు విచారిస్తూ కొత్తూరు వగైరా మూడు గ్రామాల సంఘమును కొత్తూరులో నెలకొల్పుటకు. కార్యవర్గసభ్యులను నిర్ణయించుటకు తీర్మానించడమైనది.

—అప్పన్న.

పరికుంటపాడు

18–1–53 తేదీ జరిగిన సభలో పొట్టిశ్రీరాములుగారి త్యాగాన్ని శ్లాఘిస్తూ ధన్యవాదా లర్పించిరి. భవనంతుల నరసింహంగారు సత్యారాం ధ్రరాష్ట్రము– నందికొండ ప్రాజెక్టు అవసరములగూర్చిన్ని, కోవి రామయ్యచౌదరిగారు నిర్వివాద ప్రాంతముతో ఆంధ్రరాష్ట్రాన్ని యేర్పరచాలని, మద్రాసును చీఫ్‌కమీషనరు రాష్ట్రంగా యేర్పరచాలని ఉపన్యసించిరి.

—సాధు కొండయ్య

రేబాల వార్షికోత్సవం

శ్రీ రాజేశ్వరీ పాఠశాల పాతవిద్యార్థుల సంఘవార్షికోత్సవం విద్వాన్ క. వీరయ్యగారి అధ్యక్షతక్రింద యీనెల 2 వ తేదీ జరిగింది. పాఠశాల స్థాపకులు శాస్త్రి రామాత్మయ్యగారికి గంధం పుష్ప తాంబూలాలసహిత నూతన వస్త్రములతో సన్మానపత్రం సమర్పించిరి.

—కార్యదర్శులు

కురిచేడు రాజీనామా

నేను 8 సంవత్సరాలుగా కాంగ్రెసు సభ్యుడిగా వున్నాను. ఎన్నికలు జరిగింది మొదలు ఒక్కమీటింగుకూడా జరుగలేదు. ప్రజల కష్ట సుఖాలనుగూర్చి చేసేవిధంగా సేవచేయగలను. కనుక యీ ఊర్లోకూడ కాంగ్రెసు అవసరం లేదు. కావున నా సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నాను.

—పెనుగొండ పుల్లారెడ్డి

శ్రీహరికోట అక్రమపుల్లరి వసూలు

కరువు కాటకపరిస్థితుల్లో 1952–53 సంవత్సరమునకు ఫారెస్టు రిజర్వుల్లో మేపుకొను పశువులకు పుల్లరి మాఫీగా జిల్లా కలెక్టరు ఉత్తరువు చేసియున్నారు. కాని యే కారణంచేతనో డిస్ట్రిక్టు ఫారెస్టాఫీసరు పుల్లరి వసూలుచేయుమని ఫ్రామాధికార్లకు ఆదేశించియున్నారు. ఇది చాలా అన్యాయము. పైఅధికార్లు దీనిని గమనించి తగుచర్య జరుపవలెను. ఫిర్కాలైనులు కూడ దీనిని గమనించవలెను.

—అయోధ్య వీరాస్వామినాయుడు
శ్రీహరికోట పునరుద్ధారక సంఘ అధ్యక్షుడు

గుఱుకట్నం

*

డాక్టరు అవ్వుల నరసమ్మగారి అమ్మాయి సోదరుని కుమార్తె చి॥ సౌ॥ కృష్ణవేణమ్మగారి వివాహం 19–1–53 తేదీ జరిగింది.

ఆ శుభముహూర్త సమయంలో శ్రీ కస్తూరిబా విద్యాలయమునకు అమ్మాయి గురుకట్నంగా అవ్వులనరసమ్మగారు రు 25 లు సమర్పించి చరితార్థురాలైనది.

అక్కడ చదువుతున్న విద్యార్థినులందరు కృష్ణవేణమ్మను మార్గదర్శముగానుంచుకొని వ్యవహరింతురుగాక!

సవరణ

గత వారం 'పాఠకులలేఖలు' అన్న శీర్షికలో ప్రకటించబడ్డ లేఖక్రింద పొరపాటున పేరు ప్రకటించబడలేదు. ఆ లేఖ వ్రాసింది గునుపాటి హరిశ్చంద్రారెడ్డిగారు (గిండీ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి) ఈ సవరణను పాఠకులు గమనించవలెను.

—సం. ఆం. రై.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 680 of 1952

పేట రాగయ్య ... —వాది.
షేక్ మస్తాన్‌సాహెబుగైరా—ప్రతివాదులు.

(1) షేక్ మస్తాన్‌సాహెబు (2) షేక్ రసూల్‌బీబిసాహెబు (3) షేక్ ఖాదరుబీబిసాహెబు (4) షేక్ నూరుబాషసాహెబు మైనర్లు. అందరి క్రెడిటర్లకున్ను ఇందుమూలముగా తెల్పడమేమనగా:- యీ నెంబరులో వాదికి రావలసిన షేక్ నూరుసాహెబు బాకీపడినందుకు ఆ బాకిని అందరి బాకీదార్లతరఫున యీడావా చేయుటకు పర్మిషన్ ఇప్పించవలెనని దావా చేసినందుకు మైనర్లు, అందరి క్రెడిటర్లకున్ను నోటీసునిమిత్తం 19–2–1953 తేదికి వాయిదా వేయబడియున్నది గాన, పై వాయిదాకుహాజరై మైనర్లుగాని, క్రెడిటర్లుగాని గల ఆక్షేపణలను తెలుపుకోవలెను.

—పి. ఆదినారాయణరెడ్డి – వాదిప్లీడరు.

నపుంసకతైలం

అంగపరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/- లు. వి. పి. రూ 1–0–0.

గర్భనిరోధిని

ఆరోగ్యకరమైనదని పొడలబడి, నమ్మకంగా గుణం యిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాననిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారము చేయుచున్నారు. శరీరారోగ్యమునకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరముల ప్రఖ్యాతిగలమందు. స్త్రీలు బహిష్టసమయములో సేవించిన ఇకమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/- లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం నన్ను మెడికల్‌హాల్,
మలక్‌పేటబిల్డింగ్సు, హైద్రాబాదు(దక్కన్)

గుడివాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 89 of 1949. E. P 279 of 1952.

చింతపల్లి వెంకటాద్రయ్య —వాది.
గొంతుకుపులి ఆశీర్వాదం —ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీబాకీక్రింద ప్రతివాదికి తాలూకు ఈ దిగువ కనపరచిన ఆస్తిని పై కోర్టువారు 9–3–1953 తేదిన వేలము వేయుదురు. గనుక కొనదల్చినవారు వచ్చి వేలంపాటపాడుకోవచ్చును. – ఆస్తివివరం –

కృష్ణా జి॥ కైకలూరు సబు రి॥ వారి ఇలాకా నుచ్చుమిల్లి గ్రామములోని:

రీసర్వే (1) నె 126/2	యె 1–27	ట్లు	కోరీపల్లం
,, (2) నె 186/2	యె 1–28	ట్లు	,,
,, (3) నె 187/2	యె 0–68	ట్లు	,,
—కరశి	యె 3–23	ట్లు.	

—మద్దాని నాగభూషణం - వాదివకీలు.

గుత్తి డి॥ ము॥ కోర్టులో

O. S. 295 of 51. E. P. 278 of 52.

పున్నం చంద్రగుడప్ప, సాకిన్ - కొనకొండ్ల ... —వాది
వడ్డెభూపాలమ్మ గోవిందప్ప, సాకిన్ - కూలీపాళ్యం } —ప్రతివాది.

వాది పై నెంబరులో ప్రతివాదియొక్క షెడ్యూలు దాఖలా భూములను జప్తిచేయించి యేలంకు కోరియుండగా కోర్టువారు యేలం 25–3–1953 తేదికి నిర్ణయించినారు. సదరు యేలంరోజు ఎవరైనవచ్చి కోర్టుఎదుట సవాలు చేసికొనవచ్చును

—: షెడ్యూలు :—

బాజి	S. No.	యె	సెం.	తరం
సర్కారు	29/B	12	54	3 - 2-0
				యిందులో 2/3
,,	106/B	2	32	2 -10-0
,,	109	2	76	3 -2 -0
,,	110	1	55	1 -12-0
,,	111	3	34	3 -12-0
,,	315/C	1	87	1 -9 -0
	T. D. 1424			
యినాం	275/A	12	51	14-2 -0
				యిందులో ½

—డి. శ్రీనివాసయ్య – వాదివకీలు.

కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నె 215 / 1950 రు.

షేకు అబ్దుల్ రసూలుసాహెబు —వాది.
వక్కా వెంకయ్య [ఫురక్] చిన వెంకయ్య ... —ప్రతివాది.

యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 11–3–1953 తేదిన బహిరంగమైన యేలము వేయబడును. –షెడ్యూలు–

(1) కావలి సబురిజిస్ట్రారులోచేరిన కావలి తాలూకా అల్లిమడుగు మజరా కొల్లగుంట గ్రామములో ప్రతివాది తాలూకు నె 472 రు పట్టాలో రు మాగాణి సర్వే నె 184/4-A-A-1 రు యె 2–25 ట్లలో యె 1–12 ట్లుకు హద్దులు:- [తూ] నీటికాలువ [ద] పాములవాల్య [ప] పట్టెం కొలయ్య భూమి [ఉ] యీనాది లేశిగాడి భూమి. యీ హద్దులలోని భూమి. సర్కారుపాట రు 1500–0–0 లు.

(2) నె 539 రు పట్టా మెట్ట సర్వే నె 521/1 యె 8—62 ట్లు

సర్వే నె 521/2 రు యె 1—42 ట్లు

—కల్లు యె 10—4 ట్లలో

ప్రతివాది తాలూకు యె 4–0 లుకు హద్దులు:- [ద] బండి కోటిగాడుభూమి [ఉ] కట్టం తిరిపిగాడు భూమి [ప] రోలు పోలయ్య భూమి [తూ] చెఱ్ఱు. యీ హద్దులలోని భూమి. సర్కారుపాట రు 800–0–0 లు.

—శ్రీరామగిరి రామమూర్తి – వాదివకీలు

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 6 of 1953.

అక్కపాని నారయ్య —వాది.
బోనా సత్యనారాయణమూర్తి —ప్రతివాది.

వాదికి ప్రతివాది 14–2–50, 24–9–51 తేదిలలో వ్రాయించియిచ్చిన ప్రోనోట్లుతాలూకు సొమ్ముకుగాను రాబట్టుకొనుటకు వాదిప్రతివాదిపైన ఈనెంబరున దావాదాఖలుచేసినారు. ప్రతివాదికి సమనునిమిత్తం 25–2–1953 తేదికి వాయిదా వేయబడినది. యీదావాలో ప్రతివాదికి గల వాదములు వాయిదా తేదికి 11 గం॥కు కోర్టుకు హాజరై చెప్పుకోనియెడల ఎక్సుపార్టి ఉత్తర్వులు పొందగలరు.

—గాదేపల్లి సత్యనారాయణ, వాదిప్లీడరు.



కుష్ఠు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

రెడ్డి & కో., [రిజిస్టర్డు]

H.O. గోపాలపురం- (కొవ్వూరు తాలూకా, నెల్లూరుజిల్లా)

బ్రాంచి :- కావువీధి–నెల్లూరు


పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)
(Trade Mark No 154754)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తి చేస్తుంది దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.

బొమ్మా జితేంద్రి
(బొమ్మా కోటయ్య కుమారులు) నెల్లూరు.

అందాన్ని—ఆనందాన్ని రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

వారఫలాలు

ఫిబ్రవరి 13 నుండి 19 తేదివరకు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1వ పాదం)

ఈ వారంలో చెడుకటి విషయాలు కొంచెం ఆటంకంగా సేవుంటాయి. కొంతవరకు పని పూర్తి చేయగలుగుతారు. గౌరవలాభాలు ఇతరులతో మాట పట్టింపు. 14, 15, తేదులు డబ్బురాబడి, స్నేహితులతో కాలక్షేపం, తిర్యాత రెండు రోజులదాకా వృథా శ్రమ, డబ్బు ఖర్చు, అనారోగ్యం వారాంతంలో కొంచెం అనుకూలంగా వుంటుంది.

వృషభం (కృత్తిక, 2, 3, 4, పా॥ రోహిణి, మృగశిర 1, 2, పా॥)

కొంచెం గౌరవమర్యాదలేర్పడుతాయి, ఇతరుల సలహాదేన్నావుంటారు. కాని అధికారుల విషయంలో కొంచెం జాగ్రత్తగా వుండడమే మంచిది. 16, 17 తేది కొంచెం డబ్బురాబడి వారాంతంలో కార్యవైఫల్యం, శ్రమ, డబ్బు ఖర్చు.

మిధునం మృగశిర 3, 4, పా॥ ఆర్ద్ర పునర్వసు, 1, 2, 3, పా॥

వీరికి ఈ వారంలో శుభాశుభమిశ్రమంగా వుంటుంది, వ్యాపారులకు లాభనష్టాలు సమానంగా సేవుంటాయి. కొంచెం పేచీలు కూడా రావచ్చును వారప్రారంభంలో ప్రారజంతువుల దర్శనం, అనారోగ్యం, భయం, పేచీలు, డబ్బు ఖర్చు, అవమానం, అధికారులవలన భయం, 16 తేది లగాయితు వారాంతరంవరకు అన్నివిధాలా అనుకూలంగా సేవుంటుంది.

కర్కాటకం పునర్వసు, 4వ పా॥ పుష్యమి, అశ్లేష,

రోజులాట్టే మంచివికావు, ఏదోవిధముగా డబ్బురాబడి వుంటుందికాని, ఖర్చు కూడా వెంటాడిన్నానేవుంటుంది. వారారంభంలో అనుకూలం, డబ్బురాబడి, తరువాత కొద్ది అనారోగ్యం, అధికార ప్రాబల్యంవల్ల భయం, వారాంతంలో అనుకూలం:-

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వ, పా॥

ఈ వారం కొద్ది అనుకూలంగా సేవుంటుంది కార్యసిద్ధి సూచనలు కనబడుతున్నాయి. కాని నిదానంగా చేయడం మంచిది. వారారంభంలో డబ్బురాబడి, ఆరోగ్యం బాగుంటుంది. స్నేహితులతో కాలక్షేపంబాగా అవుతుంది. మిగతా వాల్గురోజులా కొంచెం శ్రమగానే వుండవచ్చు, డబ్బు ఖర్చు. తగాదాలు, మనస్సు చికాకు అనారోగ్యం, అధికారులంటే భయపడవలసివస్తుంది.

కన్య (ఉత్తర, 2, 3, 4, పా॥ హస్త, చిత్త 1, 2, పా॥)

ప్రస్తుతం రోజులు అంత అనుకూలంగా ఉండవు. ప్రారంభంలో ప్రయాణాలు, అనారోగ్యం, పనికాకపోవటం, తరువాత స్నేహితులతో సంభాషింపులు, డబ్బురాబడి, ఆరోగ్యం, ఆనందం, వారాంతంలో రెండురోజులుమాత్రం అనారోగ్యం, డబ్బుఖర్చు, స్థిమితముండదు. కనిజపంచేయించడం మంచిది.

తుల (చిత్త, 3, 4, పా॥ స్వాతి, విశాఖ, 1, 2, 3,పా॥)

పరిస్థితి అట్టే అనుకూలంగా లేదు. అధికారులు అధికారం చెలాయిస్తూంటారు. చెల్పులాటలు వస్తూవుంటాయి. అన్ని విషయాలలోనూ తప్పించుకుని తిరగడం మంచిది. ఈ వారంలో రెండుట కొంచెం అనారోగ్యం, డబ్బు ఖర్చు. బంధువులకుకూడా అనారోగ్యం, ప్రయాణ శ్రమ. పనికాకపోవడం, తరువాత 16 తే॥ లగాయతు, డబ్బురాబడి, ప్రయాణం, సౌఖ్యం, ఆనందం మిత్రులతో సంతోషకాలక్షేపం.

వృశ్చికం (విశాఖ, 4.వ పా॥ అనూరాధ, జ్యేష్ఠ)

గ్రహస్థితి అట్టే అనుకూలంగాలేదు, వ్యాపారస్థులకు లాభం విశేషంగా కనబడదు పెద్ద విషయాలు తలపెట్టడం మంచిదికాదు. వారారంభంలో డబ్బురాబడి, అలంకారములు, మంచిభోజనము, తరువాత నాల్గురోజులదాకా అనారోగ్యం, ప్రయాణశ్రమ, అజీర్ణ బాధ, డబ్బుఖర్చు, వారాంతంలో ఆరోగ్యం, సంతోషం, మిత్రులు ఆదరించడం, డబ్బురాబడి కార్యానుకూల్యం చేకూరుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1.వ, పా॥)

ద్రవ్యలాభం బాగా చేకూరుతుంది. వ్యాపారస్థులకు, విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది శ్రద్ధవుండాలి. మధ్య మధ్య కలహాలు వస్తూవుంటాయి. జాగ్రత్తగావుండడంమంచిది. వారారంభంలో డబ్బుఖర్చు, మనోవ్యాకులత. అనారోగ్యం, పని అవకపోవుట, వివాదాలు 14, 15 తే॥ డబ్బురాబడి, కార్య అనుకూలత, సౌఖ్యం, తరువాత వారాంతందాకా అనారోగ్యం, డబ్బు ఖర్చు, మనోవ్యాకులత, బంధువులకుకూడా అనారోగ్యం.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, పా॥ శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా॥)

ఈ వారం కొంచెం అనుకూలంగానే వుంటుంది. వ్యాపారులకు లాభనష్టాలు సమానంగానే ఉంటాయి. విద్యార్థులుకూడా బాగా సంతోషంగానే సాగిస్తారు చదువు. కాని పెద్దవారు చెప్పేమాటలు మాత్రం వినేపరిస్థితుల్లో వుండరు. వారాంతంలో సౌఖ్య లాభములు, డబ్బు ఖర్చు, కలహాలు 16 తే॥ అనుకూలం, డబ్బురాబడి, 17 తే॥ మిత్రదర్శనం, డబ్బురాబడి, వారాంతంలో, మనోవ్యాకులత,డబ్బు ఖర్చు, అనారోగ్యం, నిద్రమత్తు, ఆలస్యపు పనులు.

కుంభం ధనిష్ఠ, 3, 4పా॥ శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3, పా॥

డబ్బు ఖర్చు అవుతూవుంటుంది, వ్యాపారులు పెద్ద వ్యాపారులతో పాల్గొనడం మంచిపనికాదు. తగాదాలుకూడా మధ్య మధ్యవస్తూవుంటాయి. వారారంభంలో డబ్బు ఖర్చు. మనస్సు చికాకు, 14, 15, 18, 19, తేది డబ్బురాబడి, అనుకూలం, సంతోషం, అన్నివిధములా అనుకూలంగావుంటుంది

మీనం (పూర్వాభాద్ర 4, వ పా॥ ఉత్తరాభాద్ర, రేవతి)

వీరికి పాపం కని కొంచెం అప్పుడప్పుడు సహాయపడుతుంటాడు. కాని ప్రస్తుతం డబ్బురాబడి అనుకూలంగా సేవుంటుంది. విద్యార్థులకు చదువు బాగానే సాగవచ్చు. వ్యాపారస్థులు నిదానంగావుండడం మంచిది. ఇంట్లో కొంచెం అనారోగ్యం ఎక్కువగావుంటుంది. అధికారుల బాధ కొంచెం ఓర్పుకొనడం మంచిది. వారారంభములో డబ్బురాబడివుంటుంది. తరువాత కొంచెం డబ్బుఖర్చు,చికాకు, అనారోగ్యం, 16, 17, తేది ప్రశాంతంగావుంటుంది, వారాంతంలోమాత్రం శ్రమ, వివాదాలు, డబ్బుఖర్చు, ఏకసినముందుమా శ్రద్ధలేకపోవుట, కార్యహాని వమ, అస్థిమితము

— వేలూరు సాంబశివశాస్త్రి.

పంటచెరుకు విక్రయం

కోవూరుతాలూకా జన్నవాడ గ్రామంలో వేంచేసియుండు శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానముయొక్క నెల్లూరు తాలూకా, మంటుపురాడి కోటిగ్రామములోని యం 639—00 లు భూమి వర్గీకరణములో పెరిగియుండు ఆ దవిక బ్బేమ వరికి తీసుకొనిపోవు హక్కును దేవస్థానం మేనేజింగు ట్రస్టీగారు 21—2—1953 తేది పగలు 2½ గం॥కు చెముడుగుంట గ్రామంలో చావడివద్ద బహిరంగముగ యాలంలో విక్రయించబడును. కావలసినవారు నగదు 1-కి రు 100/- లు యేలం డిపాజిట్టు చెల్లించి, పాట పాడ్రారంభించవచ్చును. కవులు షరత్తులు ఏలం సమయములో తెలుపబడును.

జన్నవాడ, 6—2—53 } —ఆర్. బాలాజిసింగు, యగ్జిక్యూటివ్ ఆఫీసర్, అడిషనల్ చార్జి.

జమీన్‌దారీ రద్దుచట్టం

(శిస్తుతగ్గుదల చట్టంతో కలిపి)

హైకోర్టు అడ్వకేటు: శ్రీ ఆర్. వెంకట సుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి.

వెల: రు 1—0—0. పోస్టేజి వేరు.

జమీన్ రైతు — నెల్లూరు.



రక్తవృద్ధికి

నరముల పటుత్వమునకు

బ్లడ్-టోన్

దివ్యరసాయనము

రక్తమును శుభ్రపరచి బలమును, ధాతుపుష్టిని కలిగించును.

8 ఔన్సుల సీసా రు 3—4—0 లు

మోడర్న్ ఫార్మసి బెజవాడ

కుష్టు — బొల్లి

వగైరా మేహమర్మలు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స

గ్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆయుర్వేదాశ్రమము"

గోపాలపురం : : తూర్పుగోదావరి.



శాస్త్రీయమైన భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85254 రు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

☞ అన్ని మందులషాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణిడిపో

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, కుష్ఠువాతం, వణుకు, తిమ్మిర్లను శ్వరలో గ్యారంటీగకుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధములే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—

ఒక వారంకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి వేరు

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "విరాట్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేదశాస్త్రి నెం - 222 కాకర్లవారివీధి - నెల్లూరు

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములకు

చింతలూరువారి

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఆంధ్ర రాజకీయాలు

(మొదటిపేజికొరవ)

చేసి ప్రభుత్వాన్ని ఓడగొట్టాలని చూచినప్పుడు కమ్యూనిస్టుపార్టీని ధీకొని కాంగ్రెసును బలపరిచింది. ఈ కారణాలతో కృషికార్ పార్టీ ప్రత్యేకంగా వుండడం అవసరమా అక్కరలేదా అనే మీమాంస ఒకటి బయలుదేరినది. మొన్న రాజకీయవాదులైన రాజాజీ ఈ బిల్లులను ఆపివుంచకపోతే కృషికార్ పార్టీ పరిస్థితులు చాల క్లిష్టంగా యేర్పడేవి. ఒకవేళ రాజాజీ ఆ బిల్లుల ఓటుకు పెడితే, అప్పుడు కృషికార్ పార్టీ ఆ బిల్లులను ఓడగొట్టి విమతం కమ్యూనిస్టుపార్టీతో చేతులు కలిపితే ప్రభుత్వం ఓడిపోయేది. ఆ స్థితిలో కమ్యూనిస్టు విజృంభణ హెచ్చి దేశం నానా చిందరవందరయ్యేది.

ఇలాంటి క్లిష్టపరిస్థితులు వున్నవి కాలట్టే నేటి మద్రాసు ప్రభుత్వపు బలాబలాలనుబట్టిన్నీ రేపటి ఆంధ్రరాష్ట్రావతరణ సమయంలో ఆంధ్రదేశపు చిన్నాభిన్న పరిస్థితులనుబట్టిన్నీ కృషికార్ పార్టి కాంగ్రెసులో విలీనంకావలె నసే పరిస్థితులు ఏర్పడుతున్నవి. కృషికార్ పార్టీ, పంతులుపక్షం కాంగ్రెసు ఈమూడుసారూప్యం పొందిగాని సామీప్యంపొందిగాని యేకముఖంగా వ్యవహరించవలసిన పరిస్థితులు ఏర్పడినవి.

ఈకారణంచేతనే దేశభారాన్ని నెత్తినవేసుకొన్న పెద్దలుగారు, ముందు ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిస్టులకలవరాగల ప్రమాదాన్ని మనసు మాస్తున్న దూరదృష్టిగల పెద్దలుగారు కృషికార్ పార్టీని ఆంధ్రదేశంలో నైనా ఏకంచేయుటానికి తీవ్రకృషి చేస్తున్నారు. ఈపరిస్థితుల్లో ఆంధ్రరాజకీయ సమష్టి కల్లోల్లాన్ని వీక్షిస్తున్న ఆంధ్రప్రజలందరు కూడా ఈకృషికి తోడ్పడమివ్వడం అత్యంత అవసరంగదా!

నారాయణరెడ్డి వీల్‌నామా

(మొదటి పేజీ కొరవ)

వమ్మలకు వివాహమైనది. నాతల్లి సుబ్బలక్ష్మమ్మ నా పోషణలో వున్నది. నాకు యిప్పటికి సుమారు మూడు మాసములనుండి దేహారోగ్యం చెడినది. దేహధర్మములు అశాశ్వతములుగనుక, నాకు వుండు స్థిరచరాస్తుల విషయమై, కొన్ని యేర్పాట్లుచేయుట మంచిదనితోచి, యీ వీలునామా వ్రాయడమైనది.

"రెబయసరీలంకద్ద వున్న బంగళా, ఆ బంగళాకు సంబంధించిన తోటలు, కాలీస్థళము సుమారు 160 ఎకరాలున్నూ, ఇందులోని ఎలక్ట్రిక్ ప్లాంటు, తోటబావులకు అమర్చియుండు ఇంజన్లు, ఇతర కట్టడములుసహా గల ప్రదేశంలో నా పేరుతో ఒక మెటర్నిటీ ఆసుపత్రి ఏర్పరచవలెను. యీ ఆసుపత్రికి రు 50,000 లు, ఏర్పాటు కర్చుపెట్టవలసినది. కూడూరు హైస్కూలు ఫండుకు రు 25,000 లు యివ్వవలెను. కోట గ్రామములోవుండే ఆస్పత్రికి రు 25,000 లు కర్చుచేసి, నా పేరుతో ఒక పేషెంటు వార్డు కట్టించవలెను.

"నా తల్లి సుబ్బలక్ష్మమ్మగారు స్వేచ్ఛగా వినియోగకు పరచుకొనుటకుగాను, రు 10,000/- లు ఇవ్వవలెను. నా కుమార్తెల వివాహములకు ఒక్కొక్కరికి రు 25,000/- లు కర్చుచేసి వివాహము జరిగించవలెను. నేను లోకులకు యివ్వ వలసిన బాకీలు సీతారామమైనర్ రాబడినుండి తీర్చవలసినది. పై ధర్మకార్యములు నా కుమార్తెల వివాహములు, బాకీలు తీర్చివేసిన, సీతారామమైనర్ వల్ల వచ్చు ఆదాయం, నా కుమార్తెలకు సమానభాగములుగా పంచవలెను. నాకుండ్డి పెంచురామిరెడ్డి నా సీతారామమైనర్ మేనేజి చేయవలసినది. ఆయనకు నెల 1-కి రు 500/- లు రెమ్యూనరేషన్ యివ్వవలసినది. నా అల్లుండ్లు పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి, పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగార్లు సీతారామమైనర్ లెక్కలు వగైరా చూస్తూ, అందరి రాబడినుండి పైన వ్రాసిన ప్రకారం జరిగించవలసినది. ధర్మకార్యము లన్నియూ, నా అల్లుడు గోపాలకృష్ణారెడ్డి పెత్తనము క్రింద జరుగవలసినది. నా భార్య రమణమ్మకు సుమారు ఆరు లక్షలు కిమ్మతుగల ఆస్తి కలదు. ఆమెకు రొట్టె లోటున్నా లేదు. కనుక నాకుగల మిగత యీ ఆస్తి నా కుమార్తెలు సర్వ హక్కులతో అనుభవించవలసినది. నా కుమార్తెల మైనరు దశలో నా భార్య వారికి గార్డియనుగా వుండి, వివాహాదికములు జరిగించి వివాహములు కాగానే, ఎవరిఆస్తి వారికి లెక్క చెప్పి వప్పగించవలసినది. నా ఆస్తినుండి రాబడి నుండి మా తల్లి గారి జీవితమునకు ప్రతి నెల రు 300/- లు నా కుమార్తెలు చెల్లించవలసినది. కూడలిగ్రామంలో కొంచెపివుండే శ్రీ పంకమేశ్వరస్వామి పూర్వసమంలనుగాను ఆస్తినుంచి సంవత్సరము 1-కి రు 1500/- లు యిస్తూవుండవలసినది. ఈ వీలునామా నా జీవితానంతరం అమలులోకి రావలసినది. నా జీవితకాలము లోగా ఈ వీలునామా మార్చుకొనుటకు గాని, రద్దుపరచుకొనుటకు గాని నాకు అధికారము గలదు. ఇది నా మనస్ఫూర్తిగా, మంచి తెలివితోటియున్నా స్వదస్తూరిని వ్రాసినవీలునామా.

—తి. నారాయణరెడ్డి"

(వేరాలు ఇంగ్లీషులో వుంది)

పై వీలునామా మీదవుండే తేది 4-3-48 నారాయణరెడ్డిగారు చనిపోయింది 26-3-48 తేది.

—మా విలేఖరి.

భీమవరం డి॥ ము॥ కోర్టులో

తణుకు డి॥ ము॥ కోర్టు O. S. 259 of 51.

పేరూరి వెంకటసూర్యనరసింహ విస్సాభగవాన్ శంకరమూర్తి, సాకిన్ - ఖండవల్లి —వాది.

నిమ్మగడ్డ నరసింహ్వాం వగైరా —ప్రతివాద్లు.

1 to 5 ప్రతివాద్లు తా॥ 9-3-1953 తేదిన వేలంకాబోయే స్థిరాస్తివివరం:- పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంతాలూకా వుండి సబ్ డి॥ లో చేరిన ఆరేడు గ్రామంతాలూకు:-

(1) జిరాయితీ మామూలు పల్లం R. S. నె 193/2 కు పట్టా 21 య 2.13 ట్లులో వడమరలో య 2-9 ట్లులో జాయింటు సఖం య 1-4½ ట్లుకు హద్దులు:- [తూ] బొందువ్వ పాలికేరు [ద] 3, 4 ప్రతివాద్లున్నూ - మంతెన రాజంరాజు [ప] సత్యవరాజు పుల్లంరాజు [ఉ] రోడ్డు. యీ హద్దులమధ్య య 2-9 ట్లు జాయింటు సఖంవంతు య 1-4½ ట్లు.

(2) జిరాయితీ పల్లం R S. నె 193/1 కు పూరా పట్టా నె 21 కు య 1-4 ట్లులో జాయింటు సఖంవంతు య 0-52 ట్లు.

(3) యీగ్రామం పల్లం R. S. నె 195/2 కు పూరా పట్టా 21 య 3-24 ట్లులో వుత్తరంవైపు య 3-5 ట్లులో సఖం య 1-52½ ట్లు.

(4) యీగ్రామం పల్లం R- S. నె 195/1 కు పట్టా నె 21 కు య 1-8 ట్లులో వుత్తరంవైపు య 1-2 ట్లులో సఖం య 0-51 ట్లు.

3, 4 ప్రతివాదుల హద్దులు:-[తూ] మంతెన రాజంరాజు [ద] కానపరాజు వెంకటాద్రిరాజు [ప] సత్యవరాజు పుల్లంరాజు [ఉ] 1, 2 ప్రతివాదుల భూములు పెరిగి 1 to 4 అయిటములు య 3-60 ట్లు భూమిన్ని, యీఆస్తి ఫలవృక్షములున్నూ.

కోర్టువారి కిమ్మతులు:-

1-వ అయిటం రూ 1200/- లు.
2-వ ,, రూ 600/- లు.
3-వ ,, రూ 2000/- లు.
4-వ ,, రూ 600/- లు.

—కొండూరి సూర్యనారాయణ, వాదితరపు ప్లీడరు.

నెల్లూరు సబ్‌కోర్టులో

O. S. 33 of 1948. E. P. 11 of 1951

రాజా వెంకటశేషయ్య —వాది.

మాచెర్ల వెంకటసుబ్బయ్య —ప్రతివాద్లు.

1 వ ప్రతివాది తాలూకు క్రిందిషెడ్యూలు దాఖలాఆస్తి నెల్లూరుజిల్లా కోర్టువద్ద 16-2-53 తేదిన బహిరంగముగా యేలంవేయబడును.

షెడ్యూలు:- గూడూరు తాలూకా వెంకటగిరి గ్రామంలో 1-వ ప్రతివాది తాలూకు యిల్లు కాలిస్థలమును హద్దులు. [తూ] వాలాకీపేట పరిశింహాలుయిల్లు [ప] గజ్జల రామయ్యయిల్లు [ద] కాని రెడ్డి సుబ్బరామయ్య యిల్లు ఈహద్దులలోని కట్టబడి సుమారు 35 అం॥ ల నిడ్డ వరకు నిద్దెకు అమర్చిన కళ్ళులు, ద్వారబంధములు వగైరాలు వరకు నిద్దెకు సంబంధించిన కాలిస్థలం 20 అంకణములు.

—R. V. గోవిందరావు-డి॥ప్లీ॥ అడ్వకేటు.

గనోక్విల్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ రాజమండ్రి

ప్రకటన

శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం-నరసింహకొండ-నెల్లూరు తాలూకా:—

ఈ క్రింద వదహరించిన గ్రామములలో శ్రీ స్వామివారి దేవస్థానమునకు హక్కు-అనుభవము గల భూములను పాసులబడి ఫసలీ 1363 ఫసలీ లగాయతు 1367 ఫసలీ ఆఖరువరకు అనగా 5 సంవత్సరములకు, ఆయా తారీఖులలో ఆయా గ్రామముల చావడీలవద్ద పగలు 2 గంటలనుంచి బహిరంగముగా యేలంవేయబడును. యేలం షరతులు వగైరాలు మేనేజింగ్ ట్రస్టీగారి ఆఫీసులో తెలుసుకోవచ్చును.

నెల్లూరు,
మూలాపేట
11-1-53

తిక్కవరపు రామిరెడ్డి
కంచర్ల లక్ష్మీనారాయణశెట్టి
అన్నదేవుల వెంకట్రామిరెడ్డి
మేనేజింగ్ ట్రస్టీ.

	ఆస్తియుండు గ్రామము	ఆస్తి వివరం	యేలం తారీఖు	
1.	రేబాల	య. 1-55 మాగాణి	4-3-53	
2.	పొట్టేపాళెం	య. 5-57 ,,	5-3-53	
3.	పెనుబర్తి, నెల్లూరుతాలూకా	య. 2-28 ,,	7-3-53	
4.	కలివెలపాళెం	య. 1-15 ,,	8-3-53	
5.	యీదూరు	య. 3-23 ,,	9-3-53	
6.	మరుపూరు	య. 2-17 ,,	10-3-53	పొదలకూరులో
7.	నరసింహకొండ క్రింద, చిట్టేపాళెం క్రింద		10-3-53	
8.	నావూరు	య. 1-25 ,,	10-3-53	
	,,	య. 11-64 మెట్ట		
9.	చెరుకుమూడి, కొమ్మలపూడి	య 22-0 మాగాణి	12-3-53	
10.	కొండ్లపూడి జేవరపాళెం	య. 78-25 మెట్ట	13-3-53	దేవస్థానం వద్ద
11.	ముదిమూడి	య. 1-66 సెంట్లు	13-3-53	
12.	నారికేళ్లపల్లె	య. 8-27 మాగాణి	15-3-53	
13.	జేదాయపాళెం	య. 0-47 ,,	16-3-53	
14.	పిడకలపూడి	య. 2-52	22-3-53	

ప్రతి గ్రామములలోనూ కరపత్రములు ద్వారా ప్రచురణచేయబడును.

ఆయిల్ ఇంజన్ వగైరాలు యేలం

నెల్లూరు సబ్‌జడ్జీ కోర్టులో

E. P. No. 70 of 1952. O. S. No. 131 of 1950.

(1) వేముల వెంకటసుబ్బరావు (Died) (2) వి. యస్. లక్ష్మీదేవమ్మ—వాదులు.

తిరుమూరు వెంకటరమణారెడ్డి ... ... —ప్రతివాది.

పైనెంబరులో కోర్టువారిచ్చు ఉత్తర్వును అనుసరించి రిసీవరుఅయిన శ్రీ కె. కోదండరామయ్య, (అడ్వొకేటు - నెల్లూరు) ప్రతివాదికి హక్కు అనుభవముగల యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆయిలు ఇంజన్ వగైరా చరాస్తులను నెల్లూరు ట్రంకురోడ్డు వార్డు నె 10 కు, డోర్ నె 141 కు పోస్టాఫీసుకు యెదురుగుండా వుండు ఆవరణములో 17-3-1953 తేది మంగళవారం పగలు 11 గంటలకు బహిరంగముగా యేలము వేయుదురు.

—: యేలంవేయు ఆస్తివివరము :—

(1) క్రిస్లింగు ఆయిల్ యింజన్ 30 H. P-R. P-M. 300 No. 020114 అట్లాసు కంపెనీ - యింగ్లాండు.
(2) G. E. C. డైనమో K. W. 22, No. 85020.
(3) క్రాంప్టన్ D. C. జనరేటరు K. W. 75 No. F 72 A 2937.
(4) మోటారు 7 H. P. No. 14/29073.
(5) 18/21 లిస్టరు యింజను No. C. S. 46648 R. P. M. 1100. (దరస్టీ, యింగ్లండు) పంపులతో సహా.
(6) డైనమో D. C. No. 100 S 2353-12 K. W. 1054 పోటులు.
(7) G. E. C. మోటారు 29 - A. H. P. 15.
(8) పైపులు.
(9) డైనమో జాన్సన్ అండ్ ఫిలిప్సు లండన్ మెయిన్ నె 1565 కు. 110 వోల్టులు 9-6 ఆంపియర్సు 1150 R. P.
(10) క్రాంప్టన్ మోటారు 5 H. P.
(11) బ్లాక్‌స్టోను యింజను No. N. P. 13497-18 H. P-R. P. M. 640

షరా:- యేలంషరతులు విషయమై రిసీవరుగారివద్ద తెలుసుకోవచ్చును.

—కె. కోదండరామయ్య - రిసీవరు, (అడ్వొకేట్ - నెల్లూరు) 11.2.53.